


# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

August 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 3 | సంచిక : 26 | పేజీలు : 4


## ఏయూ గౌరవ ఆచార్యునిగా లక్ష్మీపార్వతి



**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ ఆచార్యులుగా తెలుగు, సంస్కృత అకాడమీ చైర్పర్సన్ లక్ష్మీపార్వతి నియ మితులయ్యారు. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి లక్ష్మీపార్వతిని అభినందించారు. తెలుగు సంస్కృత భాషల అభ్యున్నతికి విశేష సేవలు అందించాలని ఈ సందర్భంగా విసి ప్రసాద్ రెడ్డి లక్ష్మీపార్వతి కోరారు. తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ గా లక్ష్మీపార్వతి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రసాదరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏయూరప్ప ఆచార్య సమత, తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు




వివరాలు 2వ పేజీలో

# న్యాయవాద వృత్తిలో సేవాభావం అవసరం

### ఏయూ వర్చువల్ స్మారకోపన్యాసంలో కతర్ అటార్నీ జనరల్ కార్యాలయం ప్రత్యేక సలహాదారు శ్రీనివాసరావు







**ఏయూ న్యూస్, ఆగస్టు :** న్యాయ వాద వృత్తిలో సేవాభావం ఉండాలని కతర్ అటార్నీ జనరల్ కార్యాలయం ప్రత్యేక సల హాదారు డాక్టర్ పెమ్మరాజు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఏయూ న్యాయ కళా "శాల నిర్వహించిన ఆచార్య ఎస్.వెంకటరామ ఎన్ స్మారకోపన్యాసంలో ఆయన అంతర్జాతీయ పరిధిలో రూల్ ఆఫ్ అంశంపై వర్చువల్ విధానంలో ప్రసంగించారు. చట్టాలను రూపొందించడం, అమలు ఆధారంగా దేశా. లు అనుసరిస్తున్న విధానాలను ఉదహరించారు. దేశాల ఆధారంగా చట్టాలలో వ్యత్యాసాలుంటాయని, అంతర్జాతీయ చట్టాల రూపకల్పన, అమలు ను ఆయన వివరించారు. జాతీయ, అంతర్జాతీయ న్యాయ చట్టాలకు మధ్య వ్యత్యాసాలను వివరించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వెంకటరామన్ నేటి తరం ఆచార్యులకు, పరిశో ధకులు, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. ప్లాటినం జూబ్లీని జరుపుకుంటున్న న్యాయ కళాశాల నూతన లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, న్యాయ కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. సుమిత్ర, ఆచార్య సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నూతన విద్యా విధానంపై సదస్సు



**ఏయూన్యూస్, ఆగస్టు :** జాతీయ నూతన విద్యా విధానంపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఐటీ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'ట్రాన్స్ఫార్మింగ్ ఎడ్యు కేషన్' సదస్సులో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వర్చువల్ విధానంలో ప్రసం గించారు. కోవిడ్ సవాళ్లను సమర్థవంతంగా ఎదు ర్కొంటూ.. పయనిస్తున్న విద్యా రంగాన్ని అభినం దించారు. సాంకేతికతను ఉపయుక్తంగా నిలుపుకో వాలని ఆయన సూచించారు. విద్యారంగానికి ఎదు రవుతున్న సవాళ్లపై పలువురు నిపుణులు మాట్లాడారు. కార్యక్రమంలో యూజీసీ, ఏఐసీటీఈ, కేంద్ర విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఛాంపియన్ అవార్డు అందజేత

**ఏయూన్యూస్, ఆగస్టు :** కేంద్ర ప్రభుత్వం అందించిన గ్రీన్ ఛాంపియన్ అవార్డును కలెక్టర్ ఎ.మల్లికా ర్జున ఏయూ అధికారులకు అందించారు. బుధవారం ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త ఆచార్య ఎస్. హరనాథ్ కలెక్టర్ నుంచి అవార్డు స్వీకరించారు. జాతీయ సేవల పథకం, వాలంటీర్లు చేస్తున్న సేవలు, పర్యావరణ పరిరక్షణను గుర్తిస్తూ కేంద్ర ఉన్నత విద్యాశాఖ గ్రీన్ ఛాంపియన్ అవార్డు ప్రకటించిన విషయం విదితమే. ఈ అవార్డు అందుకోవడం పట్ల ఉపకులపతి ఆచార్య పి.వి.జి. డి.ప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.





# ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

## విలువలతో కూడిన విద్య అందించాలి

## ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి





**ఏయూన్యూస్, ఆగస్టు :** యువతకు నైతికత, విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం వర్సిటీ ఆచార్యులపై ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. వీసీ ప్రసాద రెడ్డికి తివర్ణ రూపంలో తీర్చిదిద్దిన ప్రత్యేక పుష్పగుచ్ఛంతో విద్యా విభాగా ధిపతి ఆచార్య టి. షారోన్ రాజు శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఏయూ సెక్యురిటీ వింగ్స్ నుంచి వీసీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా బోధనలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. సాంకేతిక నేపథ్యంలో సోషల్ మీడియాలో సైతం అనేక బోధన పద్ధతులు విద్యార్థులకు అందుబాటులో ఉంటున్నాయన్నారు. అయితే సాంకేతికతతో పాటుగా విలువలతో కూడిన విద్యను యువతకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రెక్టార్ ఆచార్య కె. సమత, రిజి స్టార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ కె. రాజేంద్ర కర్మార్కర్, పేరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# ఐ.ఎ.ఎస్.ఇ. ప్రిన్సిపల్ గా ఆచార్య శోభశ్రీ



**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం అడ్వా నిడ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్(ఐ.ఎ.ఎస్.ఇ) ప్రిన్సిపల్గా ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య టి. శోభశ్రీ నియమితులయ్యారు. ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వర్సిటీ ఉన్నతాధికారులు ఉత్త ర్వులు జారీ చేశారు. ఏయూ విద్యా విభాగాధిపతిగా ఐ.ఎ.ఎస్.ఇ. ఆచార్యులు టి. షారోన్ రాజు నియమితులయ్యారు. ఈ విభాగానికి ఆయనను ఇంచార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏయూ జియో ఇంజినీరింగ్ ఇన్చార్జి విభాగాధిపతిగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు వజీర్ మహ్మద్ నియమితులయ్యారు. ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డిప్రసాద రెడ్డి సమక్షంలో ఆచార్య వి. కృష్ణమోహన్ వారికి ఉత్తర్వులు అందించారు.

# తెలుగు విభాగాధిపతిగా అప్పారావు



**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతిగా ఆచార్య జర్రా అప్పారావు నియమితులయ్యారు. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భాషా భివృద్ధికి పాటుపడుతూ, విభాగాన్ని ప్రగతిపథంలో నడపాలని సూచించారు. యూనివర్సిటీలో తెలుగు విభాగానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అనేకమంది కవులు ను కళాకారులను ఈ విభాగం ఉన్నతంగా తీర్చిదిద్దన్నారు. విద్యార్థులు అధ్యాపకులుగా, రచయితలుగా, కళాకారులుగా వెలుగొందడానికి అవసరమైన సహకారాన్ని, నైపుణ్యాన్ని అందించాలని ఆచార్య అప్పారావుకి సూచించారు. తెలుగు భాషా అభివ-ద్ధికి ఇక్కడి విద్యార్థులు విశేష సేవలు అందించేలా పనిచేయాలన్నారు. అనంతరం విభాగాధిపతిగా నియమితులైన ఆచార్య అప్పారావుకు పలువురు ఏయూ ఉన్నతాధికారులు, ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

# తెలుగు విభాగ పరిశోధకులకు డాక్టరేట్లు

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధకులకు డాక్టరేట్లు లభిం చాయి. గోగినేని రమణ రచనలు – పరిశీలన అం శంపై పరిశోధనకు లక్కరాజు అర్జున రావుకు, పి. రామకృష్ణ రచనలు పరిశీలనకు మానూరి రమణకు, సింహాద్రి ప్రసాద్ కథలు–పరిశీలన అంశంపై పరిశోధనకు డెక్కపాటి పోశమ్మకు డాక్టరేట్లు లభించాయి. వీరు ముగ్గురు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయం తమ పరిశోధన పూర్తి చేశారు. వీరికి వర్సిటీ వీసీ లో ఉత్తర్వులు అందజేసి అభినందించారు.







# 'అప్పన్న'కు యునెస్కో గుర్తింపునకు చర్యలు

## ఏయూ వీసీని కలిసిన సింహాచలం ఈవో


## శిల్పాలు, శాసనాల అధ్యయానికి సహకారం అందించాలని వినతి

## నిపుణులతో బృందాన్ని పంపిస్తామని వీసీ హామీ



**ఏయూ న్యూస్, ఆగస్టు :** సింహగిరి వరాహ లక్ష్మీ నృ సింహస్వామి దేవస్థానంలోని శిల్పాలు, శాసనాలకు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు తెచ్చేం దుకు ప్రయత్నిస్తున్నామని సింహాచలం దేవస్థానం. ఈవో ఎం.వి.సూర్యకళ తెలిపారు: వీటిని పూర్తిస్థా యిలో అధ్యయనం చేసేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఆంధ్రా యూనివర్సిటీ వీసీ పి.వి.జి.డి.ప్రసాదరెడ్డిని బుధవారం కలిసి కోరారు. రామప్ప ఆలయానికి మించిన చారిత్రక శిల్పకళా సౌందర్యం సింహాచలం ఆలయానికి ఉం దని ఈవో వెల్లడించారు. దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు, పురాతన పుస్తకాలు, ఫొటోలను వీసీకి చూపించారు. 11వ శతాబ్దం నుంచి తరత రాల సంస్కృతికి అద్దంపట్టేలా సింహాచలం దేవ స్థానంలో శిల్పాలు ఉన్నాయని, శ్రీకృష్ణదేవరాయలు నుంచి గజపతుల వరకు ఉన్న రాజశాసనాలు చరిత్రకు అద్దం పడుతున్నాయని వివరించారు. ఇటీ వలే అన్ని శిల్పాలను ప్రత్యేక తైలంతో శుభ్రపరిచి నట్టు చెప్పారు. వీటి గురించి భక్తులకు అర్థమయ్యేలా బోర్డులను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఏయూ సహకారం అందిస్తే సింహాచలం ఆలయ విశిష్టతను యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు తెచ్చేందుకు ప్రయ త్నిస్తాయన్నారు.

### సహకారం అందిస్తాం..





ఆలయ శిల్పకళ, శాసనాలను అధ్యయనం చేసి అన్ని విషయాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వీసీ ప్రసాదరెడ్డి హామీ ఇచ్చాడు. నిపుణులతో ఒక బృం దాన్ని ఏర్పాటు చేసి త్వరలోనే సింహాచలం దేవస్థా నంపై పూర్తిస్థాయి పరిశీలన చేయిస్తామన్నారు. యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందేం దుకు అన్ని అర్హతలు సింహాచలం దేవస్థానానికి ఉన్నాయని ఈ సందర్భంగా వీసీ అభిప్రాయ పడ్డారని ఈవో వెల్లడించారు.

# దేశానికే గర్వకారణం ఏయూ



**ఏయూన్యూస్, ఆగస్టు :** మల్టీ డిసిప్లినరీ విశ్వ విద్యాలయంగా నిలుస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ దేశానికే గర్వకారణమని ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె. హేమచంద్రారెడ్డి కొనియాడారు. వర్చువల్ విధానం లో ఏయూ శుక్రవారం నిర్వహించిన ఎన్ఎస్ఈపీ 2020 మల్టీ డిసిప్లినరీ అండ్ హెూలిస్టిక్ ఎడ్యుకేషన్ సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగిచారు. విభిన్న శా స్త్రాల మధ్య అడ్డుగోడలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా, వారి అభిరుచిని గుర్తించి పోత్సాహం అందించాలని సూచిం చారు. జ్ఞానాన్వేషణకు భారతీయ విద్యా విధానం ప్రాధాన్యమిచ్చిందన్నారు. రాష్ట్ర యువత, వారికందిం చే విద్యపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ప్రత్యేక ఆసక్తి ఉందని చెప్పారు. మూడున్నర దశాబ్దాల తరు వాత విద్యా రంగంలో సంస్కరణలు తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్ఈపీ 2020ని తీసుకొచ్చిందని తెలి పారు. ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు ఆచార్య కె.రామ మోహన రావు, ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విలువ లను నేర్పడం ఎంతో అవసరమన్నారు. స్టార్టప్ కల్చర్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఐఐటి ఢిల్లీ సందచా కులు ఆచార్య వి. రామ గోపాల, హైదరాబాద్ సెంట్రల్ క వర్సిటీ డీన్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆచార్య్న బి.రాజశేఖర్, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజి స్టార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, ఐక్యూఏసీ సంచా లకులు ఆచార్య డి.లలిత భాస్కరి పాల్గొన్నారు.





# ఆర్యలక్ష్మికి ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల పరిశోధక విద్యార్థిని ఆర్యలక్ష్మి మారిశెట్టికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యుడు బి.గంగారావు పర్యవేక్ష ణలో ఫార్మకోగ్నసీ, ఫైటో కెమికల్, ఫార్మకోలా జికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ లాసియా స్పినో సా-ఇన్ సిలికో, ఇన్వైవో స్టడీస్ అంశంపై జరి. పిన పరిశోధనకు డాక్టరేట్ వరించింది. ఈ సం దర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నుంచి గురువారం డాక్టరేట్ ఉత్త ర్వులను ఆర్యలక్ష్మి స్వీకరించారు.



# ప్రవీణ్ కుమార్ కు ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్,** ఆగస్టు: ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యాయామ విద్యా విభాగం పరిశోధక విద్యార్థి లుకలాపు ప్రవీణ్ కుమార్కు డాక్టరేట్ లభిం చింది. విభాగ విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ ఆర్.సి రెడ్డి పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ యోగా' అండ్ ఫిజికల్ ట్రైనింగ్ ఆన్ సెలక్టెడ్ పెర్మార్మెన్స్ డిటెర్మినేటెడ్ వేరియబుల్స్ ఎమాం గ్ వాలీబాల్ ప్లేయర్స్' అంశంపై ఆయన పరిశోధన చేశారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి నుంచి ప్రవీణ్ కుమార్ మంగళ వారం డాక్టరేట్ ఉత్తర్వులు స్వీకరించారు.



# ఆదివాసీ సంస్కృతి ఆదర్శప్రాయం

**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆదివాసీల జీవనం, సంస్కృతి ఆదర్శప్రాయమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూలోని అంటే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ వర్సిటీలో ఎస్స్, ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. వర్సిటీలో అల్లూరి సీతారామ రాజు విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సం ఘం అధ్యక్షుడు ఎస్. సింహాద్రి రావు, కార్యదర్శి డి.రామా రావు, తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, ఆచార్య పి.అరుణ్ కుమార్, ఆచార్య కె.రమణమూర్తి, పాల్గొన్నారు.



# లాజిస్టిక్స్ రంగంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు



**ఏయూన్యూస్, ఆగస్టు :** లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతమవుతు న్నాయని, వీటికి అనుగుణంగా నైపుణ్యాలు అందించే కోర్సులను నిర్వహిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తెలిపారు. పాలక మండలి సమావేశ మందిరంలో లాజిస్టిక్స్ స్కిల్స్ కౌన్సిల్ బృందంతో శుక్రవారం ఆయన సమావేశమై మాట్లాడారు. ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్లను సమ న్వయం చేస్తూ లాజిస్టిక్స్ రంగానికి ఉపయు క్తంగా కోర్సులను తీర్చిదిద్దుతామన్నారు. 'సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఉన్నత విద్యపై ప్రత్యేక ఆసక్తి ఉందన్నారు. కౌన్సిల్ సీఈవో కెప్టెన్ టి.ఎస్.రామానుజన్ మాట్లా డుతూ లాజిస్టిక్స్ రంగాన్ని 12 ఉప విభా గాలుగా విభజించి సర్టిఫికెట్, డిప్లమో, అడ్వా న్‌ డిప్లమో. యూజీ కోర్సులను అందిస్తున్నా మన్నారు. అనంతరం కౌన్సిల్ ప్రతినిధులను వీసీ సత్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, పీడీఎస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్, ఎన్ఎస్సీ ఎడ్యుకేషనల్ ఇనీషియే టివ్స్ హెడ్ ఆచార్య ఎస్.గణేషన్, ఏయూ పీడీఎస్ సమన్వయకర్త ఉజ్వల కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర పరిశ్రమ విశాఖకు తరలిరావాలి

**ఏయూన్యూస్, ఆగస్టు** : ఆంధ్ర విశ్వవిద్యాలయం రంగస్థలం. విభాగంలో గౌరవ ఆచార్యులుగా సినీనటులను నియమిస్తామని ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి చెప్పారు. బుధ వారం ఉదయం ఏయూ భౌతికశాస్త్ర విభాగం వద్ద 'వీరవల్లి అగ్ర హారం' ద్విభాషా చిత్ర నిర్మాణాన్ని ఆయన క్లాప్ ఇచ్చి ప్రారం భించారు. ఏయూ పూర్వ విద్యార్థులైన చిత్ర దర్శకులు, చిత్ర కథానాయకులు రాజకిరణ్ను అభినందించారు. చలన చిత్ర పరి శ్రమ విశాఖకు తరలి రావాలని ఆయన ఆకాంక్షించారు. చిత్ర కథానాయికగా దియారాజ్ నటిస్తున్నారన్నారు.



# నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలి

**ఏయూన్యూస్, ఆగస్టు :** ఏయూ ఉద్యోగులు నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె. సుమత సూచించారు. మంగళవారం ఉదయం హెచ్చిసి కేంద్రంలో బోధనేతర సిబ్బందికి నిర్వహిస్తున్న వారం రోజులు ఎ శిక్షణ తరగతులను ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావ ప్రసార నైపుణ్యం, పనిచేసే ప్రదేశంలో విభిన్న అంశాలపై అవగాహన సాంకేతికతను మేళవిస్తూ సత్వర సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా బోధనేతర సిబ్బందిని తీర్చిదిద్దడానికి నిరంతరం విశ్వవిద్యాలయం శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. వారం రోజుల శిక్షణ నేర్చుకున్న నూతన అంశాలను నైపుణ్యాలను తమ నిత్య విధుల్లో ఆచరణలో చూపుతూ సమర్ధవంతంగా సేవలు అందించడం ఎంతో అవసరమాన్నారు. ఏయూ యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓఎస్ఆర్ యు భానుకుమార్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని దరిచేరనివ్వకుండా విధి నిర్వహణ చేయడం ఎంతో ప్రధానమన్నారు. దీనికి యోగా ఒక సాధనంగా నిలుస్తుందన్నారు. వ్యక్తిత్వ వికాసం, జీవన శైలిని క్రమబద్ధీకరించుకోవడం ఎంతో అవసరమన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్ఏడి పాల్ మాట్లాడుతూ వారం రోజుల శిక్షణలో భాగంగా ఉద్యోగులకు విధినిర్వహణ, సమన్వయం చేసుకోవడం పరిసరాలకు అనుగుణంగా మనం మార్పు చెందడం, వ్యవస్థ సంస్థ ప్రగతికి పనిచేయడం నాయకత్వం పెంపొందించుకోవడం వంటి విభిన్న అంశాలను స్పృశిస్తూ శిక్షణ కార్య క్రమంలో 43 మంది బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఏయూతో బొల్లినేని మెడ్ స్కిల్స్ ఒప్పందం



**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయంతో బొల్లినేని మెడ్స్కిల్స్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, బొల్లినేని మెడ్స్కిల్స్ ప్రతినిధి సి హెచ్ నాగేశ్వర "రావు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా ఏయూ భాగస్వామ్యంతో ఆసుపత్రులకు ఉపయుక్తంగా డిప్లమో, పీజీ కోర్సులు నిర్వహించనున్నారు. రెండేళ్ల కాల వ్యవ దిలో హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును, ఏడాది కాల వ్యవధితో పీజీ డిప్లమో ఇన్ క్రిటికల్ కేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నాలజీ. గ్యాస్ట్రో ఎంట్రాలజీ కోర్సులను నిర్వహిస్తారు. ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులకు కిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేక తర్ఫీదు ఇస్తారని, నూరు శాతం ఉపాధి అవకాశం లభిస్తుందని వీసీ పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్. కిశోర్ బాబు, ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వెబినార్ పోస్టర్ ఆవిష్కరణ



**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళా శాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పది వెబినార్ల పోస్టర్ను ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. విద్యార్థులకు, పరిశోధ కులకు, అధ్యాపకులకు ఇటివంటి వెబినార్లు ఎంతో ఉపయు క్తంగా నిలుస్తాయన్నారు. ఈనెల 21న ఉదయం పదినుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వెబినార్ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య టి. శోభశ్రీ, డాక్టర్ కృష్ణమంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు

# సిలబస్ లో మార్పులు తప్పనిసరి : వీసీ

**ఏయూన్యూస్, ఆగస్టు :** వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేయాలని ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి సూచించారు. ఇటీవల నిర్వహించిన వార్షిక బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఈ-కంటెంట్ అభివృద్ధి చేయడం, డిజి టల్ రిసోర్సెస్ కలిగి ఉండాలన్నారు. పీజీ స్థాయిలో మూక్స్ కోర్సును ప్రారంభించాలని, మేధోహక్కులను క్రెడిట్ కోర్సుగా అందిస్తామన్నారు. ట్రాన్స్ డిసిప్లేనరీ సెంటర్ ఏర్పాటు, ఆన్లైన్ ఎడ్యుకేషను ప్రోత్సాహం, లాజిస్టిక్స్లో నైపుణ్య శిక్ష ణ కోర్సులు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి అదనంగా 10 శాతం సీట్లను పొరుగు రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తామని తెలిపారు. వర్సిటీ పరంగా సీడ్ ఫండ్ను ఏర్పాటుచేసి యువ అధ్యాప కులు పరిశోధనలు జరపడానికి తోడ్పాటును వర్సిటీ పరంగా అందిస్తామన్నారు. 20 శాతం వరకు సిలబస్ ను మార్పుచే యాలని, నైపుణ్యం పెంపొందించే కోర్సులను యూజీ, పీజీలో భాగం చేయాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ సమత, రిజిస్ట్రార్ కృష్ణమోహన్, ప్రొఫెసర్లు కిషోర్ బాబు, ర మాసుధ తదితరులు పాల్గొన్నారు.




Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422